నిరుపేదలకు అండగా బీఆర్ఎస్ : కమల్‌రాజు

చింతకాని, నవంబర్ 18 : రాష్ట్రంలోని నిరుపేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు అమలుచేస్తున్నారని, గ్రామాల్లో దళిత బంధు అమలుతో దళితుల జీవితాల్లో ఊహించని మార్పులు వచ్చాయని నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు.పందిళ్లపల్లి మాజీ సర్పంచ్ దేవరపల్లి జితేందర్‌రెడ్డి, గాంధీనగర్ గ్రామంలో పలు పార్టీలకు చెందిన 20 కుటుంబాల వారు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి మాట్లాడారు. మధిర నియోజకవర్గ ప్రజలు మోసపూరిత నాయకుల మాటలు వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని అన్నారు. ఎన్నికల్లో మధిరలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాళంగి లలిత, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న వారితో లింగాల కమల్‌రాజు, కొండబాల

పార్టీలో చేరిన వారితో లింగాల కమల్‌రాజు, కొండబాల

బీఆర్ఎస్ సభకు స్వచ్ఛందంగా తరలిరావాలి

చింతకాని, నవంబర్ 18 : మధిరలో ఈ నెల 21న జరగనున్న కేసీఆర్ ప్రచార సభకు బీఆర్ఎస్ కార్యకర్తలు, యువత, మహిళలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలిరావాలని జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. అనంతసాగర్ గ్రామంలో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మధిర సభ యావత్ ఖమ్మం జిల్లాకి తలమానికంగా నిలవాలన్నారు. ప్రతిగ్రామం నుంచి భారీగా జనసమీకరణ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నూతలపాటి మంగతాయమ్మ, వెంకటేశ్వర్లు, సారిక వెంకటేశ్వర్లు, చల్లా అచ్చయ్య, జానపాటి ఆదినారాయణ, పెంట్యాల పుల్లయ్య, కురుగుంట్ల రవీందర్‌రెడ్డి, మంకెన రమేశ్, గురజాల హనుమంతరావు, కన్నెబోయిన కుటుంబరావు, బోడ్డు వెంకట్రామయ్య, బండి రామారావు, ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

కమల్‌రాజు తనయుడి ప్రచారం

చింతకాని, నవంబర్ 18 : నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజుకు ఓట్లు వేయాలంటూ కమల్‌రాజ్ తనయుడు అభ్యుదయ్ శనివారం ఓటర్లను అభ్యర్థించారు. నరసింహాపురం, చింతకాని తదితర గ్రామాల్లో తండ్రి గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో దొడ్డా ప్రవీణ, ఉపేందర్, తుడుం రాజేశ్, పుల్లయ్య, చాట్ల సురేశ్, బండి సుభద్ర, వెంకటేశ్వర్లు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

నరసింహాపురంలో మ్యానిఫెస్టో అందిస్తున్న అభ్యుదయ్

నేడు బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం

ఎర్రుపాలెం, నవంబర్18: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు ఆదివారం పలుగ్రామాల్లో పర్యటించి ప్రచారం నిర్వహిస్తారని బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పంబి సాంబశివరావు, యన్నం శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దగోపవరం,కొత్తపాలెం, రామాపురం, రేమిడిచర్ల, బంజర, జమలాపురం, వెంకటాపురం, నారాయణపురం, సత్యనారాయనపురం, నరసింహాపురం, కాచారం గ్రామాల్లో నిర్వహించే ప్రచారంలో పాల్గొంటారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పోల్ స్లిప్‌లు ఓటర్లకే అందిస్తాం

పెద్దబీరవల్లిలో పోల్‌స్లిప్‌లను పంపిణీ చేస్తున్న సిబ్బంది

బోనకల్లు, నవంబర్18: పోల్ స్లిప్‌లను ఓటర్ వద్దకు వెళ్లి అందిస్తామని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పున్నంచందర్ తెలిపారు. మండలంలో 22 గ్రామాల్లో 35,835 మంది ఓటర్లు ఉన్నారని వారికి పోల్ స్లిప్‌లను బీఎల్‌వోలు, అంగన్‌వాడీ టీచర్ల ద్వారా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఓటరు ఈ స్లిప్‌లతో పోలింగ్‌కురావాలని తెలిపారు.

మధిర చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు

మధిర, నవంబర్18: ఆంధ్రా– తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన ఎన్నికల అధికారులు మధిర సమీపంలో చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. శనివారం మధిర పట్టణంలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. మధిర సీఐ వసంత్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో వాహనదారులు సహకరించాలన్నారు. తనిఖీల్లో డబ్బు, మద్యం ఓటర్లను ప్రలోభపెట్టే వస్తువులు ఉంటే వాటిని స్వాధీనం చేసుకొని సీజ్ చేస్తామని తెలిపారు.

మధిర చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

బోనకల్లు : గోవిందాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ముదిగొండ : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోనకల్లు, నవంబర్18: మండలంలోని గోవిందాపురం–ఎల్ గ్రామంలో లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ కారు గుర్తుపై ఓటు వేసి లింగాల కమల్‌రాజును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ముత్తారపు వెంకటి, వజ్రాల మల్లాచారి, కంచర్ల బాబు, నాగేశ్వరరావు, నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, నవంబర్ 18: మండలంలోని గ్రామాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో కమల్‌రాజును గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు దేవరకొండ శిరీష, శీలం కవిత, బాలరాఘవరెడ్డి, అప్పారావు, మూల్పూరి శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, రవి, భాస్కర్, సుధీర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదిగొండ, నవంబర్ 18 : మండల పరిధిలోని గ్రామాల్లో బీఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపును కాంక్షిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, బూత్ ఇంచార్జ్‌లు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కారు గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్నారు. న్యూ లక్ష్మీపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, నానబాల కిరణ్, పాపారావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మధిర రూరల్ : ఖమ్మంపాడులో ప్రచారం

మధిర, నవంబర్18: కారు గుర్తుపై ఓటేసి కమల్‌రాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మధిర పట్టణంలో శనివారం 12వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అనూష, రూతయ్య, శేషయ్య, స్వామి, జయరాజు, రావూరి రాజా, దుర్గారావు, జయరాజు, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, ఆనందరావుతదితరుల పాల్గొన్నారు.

మధిరరూరల్, నవంబర్18: ఖమ్మంపాడు గ్రామంలో డీసీసీబీ ఉమ్మడి ఖమ్మం జిల్లా వైస్‌చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం రాత్రి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి కమల్‌రాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఎర్రుపాలెం, నవంబర్18: మామానూరులో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు కుమారుడు అభ్యుదయ్ శనివారం రాత్రి ప్రచారం నిర్వహించారు. చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, దేవరకొండ శిరీష, శీలం కవిత, చిన్నంవెంకటేశ్వర్లు, గొల్లపూడి యాకోబు, వెంకన్న, బాబు, చిరంజీవి, విజయ్, బాబయ్య, సురేశ్, సుధీర్ పాల్గొన్నారు.

మధిర : ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, ఎర్రుపాలెం : ప్రచారంలో కమల్‌రాజు తనయుడు, పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న అభ్యుదయ్